క్లుప్తంగా

ఆధ్యాత్మికతతో ప్రపంచ శాంతి



ర్యాలీగా వస్తున్న క్రీస్తు విశ్వాసులు

పెద్దాపురం: క్రీస్తు శాంతి మందిరం ఆధ్వర్యంలో మంగళవారం వాక్ ఫర్ జీసెస్ నిర్వహించారు. శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబు, క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరాల వ్యవస్థాపకుడు నంగిన సత్యానందం, ప్రముఖ వైద్యులు చిర్రావూరి గంగారావు పాల్గొని ప్రపంచ శాంతి కోసం ఆధ్యాత్మికత అవసరమని పేర్కొన్నారు. మండలం దివిలిలో వారు ప్రారంభించిన ర్యాలీలో దైవజనులు వంకా జాన్, కాసా అభిషేక్, కె.జయకుమార్, బ్లెస్సింగ్ తదితరులున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడాలి

కొత్తపల్లి: స్థానికంగా ఉన్న ఊర చెరువు వద్ద మంగళవారం భూమి, భుక్తి, పీడీత ప్రజల విముక్తి కోసం భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల సంస్మరణ సభను ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మికా సంఘాల సమాఖ్య ఉమ్మడి తూర్పుగోదావరి జిలా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచే అంజిబాబు, వల్లే సత్తిబాబు, బళ్ల సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

30శాతం భృతి ఇవ్వాలి

ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి



కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుల సమావేశం

కొత్తపల్లి: గతేడాది జూలై నుంచి అమలు కావలసిన 12వ పీఆర్సీ అప్పటికే 17 నెలలు ఆలస్యమైనందున వెంటనే 30 శాతం భృతి ప్రకటించాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి అన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి 11వ పీఆర్సీ, డీఏ, సరెండర్ లీవ్ బాకాయిలు, పీఎఫ్, ఏపీజీఎల్ఐ తుది చెల్లింపులు, బుణాలు 22 వేల కోట్లు పెండింగ్లో ఉన్నాయని వెంటనే చెల్లింపులకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులపై బోధనేతర కార్యక్రమాల భారం, యాప్‌ల బారం తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రాజు, మండల శాఖ అధ్యక్షుడు అనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపైనే ప్రమాదం

- ఇళ్లపై నుంచి 11 కేవీ విద్యుత్ తీగలు
- పొంచి ఉన్న అపాయం
- వర్షం పడితే నిప్పురవ్వలే
- కొండెవరంలో కరెంట్ తీగ తగిలి బాలుడి మృతి
- ఫిర్యాదులకు స్పందించని అధికారులు



కొండెవరం ఇందిరాకాలనీలో ఇంటి పై నుంచి ఉన్న 11 కేవీ విద్యుత్ తీగలు

కొత్తపల్లి: గ్రామాల్లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. తీగలను మార్చేందుకు ఎస్టిమేషన్ వేసి పంచాయతీకి పంపించడం జరిగిందంటూ అధికారుల మాటలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. ముఖ్యంగా కొండెవరం ఇందిరా కాలనీలో గృహాల పిట్టగోడకు ఆనుకుని ఉన్న 11 కేవీ విద్యుత్ తీగలను గమనించక పోవడంతో ఓ విద్యార్థి మృతి చెందాడు. 2020లో సతీష్ అనే విద్యార్థి మెడకు విద్యుత్ తీగ తగలడంతో ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు.

ముఖ్యంగా ప్రధాన రహదారులు, కూడళ్లలో ట్రాన్స్‌ఫార్మర్లు, ఫ్యూజు కటౌట్‌లకు ఎటువంటి రక్షణ కవచాలను ఏర్పాటు చేయలేదు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మార్కెట్ సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదాన్ని సూచిస్తున్నాయి. వర్షాకాల సమయంలో ట్రాన్స్ ఫార్మర్ల, విత్యుత్ తీగల నుంచి మంటలు వస్తుండండతో స్థానికులు అనుక్షణం భయాందోళనలకు గురవుతున్నారు. మండలంలోని తీరప్రాంత గ్రామాలైన ఉప్పాడ, కొత్తపల్లి, మూలపేట, కోనపాపపేటతో పాటు పలు గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద ట్రాన్స్ ఫార్మర్లకు ఎటువంటి రక్షణ లేదు. పలుచోట్ల మూడు అడుగుల ఎత్తు కూడా లేకపోవడంతో ఏ ప్రమాదం జరుగుతుందోనని బెంబేలెత్తుతున్నారు. ఇలాగే ట్రాన్స్‌ఫార్మర్లను కిందక ఉండడంతో మండలంలో పలు గ్రామాల్లో రెండు గేదెలు మృతి చెందాయి. పలు చోట్ల పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రక్షణ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



2020లో జరిగిన విద్యుత్ తీగ తగిలిన ప్రమాదంలో మృతి చెందిన బాలుడు (ఫైల్)

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

కొండెవరం ఇందిరా కాలనీలో ఇళ్లపైనే 11 కేవీ విద్యుత్ తీగలు ఉండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వర్షం పడితే ఇళ్లకు కూడా విద్యుత్ ప్రసారం జరుగుతుందని స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ తీగలు మార్చలని ఇందిరా కాలనీ ప్రజలు కోరుతున్నారు.

బిక్కుబిక్కుమంటూ..



ఇళ్లపైనే 11కేవీ విద్యుత్ తీగలు ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నాం. వర్షాలు, తుపాను సమయంలో విద్యుత్ తీగల నుంచి పెద్ద పెద్ద మంటలు వస్తున్నాయి. తీగలు కింద ఉన్న వారంతా బయటకు పరుగులు పెట్టే పరిస్థితి ఏర్పడుతోంది. మా ఇంటిపై ప్రమాదం జరిగినప్పటి నుంచి పిల్లలను మేడ పైకి పంపాలంటే భయపడుతున్నాం.

– బావిశెట్టి లావణ్య, కొండెవరం ఇందిరా కాలనీ, గృహిణి

నిర్లక్ష్యం తగదు



కొండెవరం ఇందిరాల కోలనీలో ప్రమాదకరంగా ఉన్న 11 కేవీ విద్యుత్ తీగలను ఇప్పటికైనా అధికారులు మార్చాలి. ఎన్ని సార్లు పంచాయతీ, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఏ ఒక్కరూ పట్టించుకోవడంలేదు. ఏళ్లగా ఇబ్బందులు పడుతున్నా, ప్రజలు ప్రాణాలపై నిర్లక్ష్యంగా తగదు.

– కామేశ్వరి, కొండెవరం ఇందిరా కాలనీ, గృహిణి

తీగలు మార్చేందుకు అంచనాలు వేశాం

కొండెవరంలో ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న విత్యుత్ తీగలు, ముఖ్యంగా ప్రధాన రహదారులు, తీర ప్రాంతాల్లో ఉన్న విత్యుత్ తీగలను ప్రమాదం జరగని ఎత్తులో ఉంచుతాం. కొండెవరంలో తీగలను మార్చేందుకు ఎస్టిమేషన్ వేసి పంచాయతీకి పంపించాం. పంచాయతీ నుంచి నిధులు రాగానే పనులు ప్రారంభిస్తాం.

– శ్రీనివాస్, ఏఈ విద్యుత్ శాఖ, కొత్తపల్లి

ఆకతాయిలతో అప్రమత్తం

డీఎస్పీ శ్రీహరిరాజు



సామర్లకోట సీబీఎం సెంటర్‌లో బాలికలతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీహరిరాజు

సామర్లకోట: ఆకతాయిల పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ కె.శ్రీహరిరాజు అన్నారు. మంగళవారం సాయంత్రం బస్సుల కోసం సీబీఎం సెంటర్‌లో వేచి యున్న బాలికలకు ఆయన సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. బాలికలు వేచి ఉన్న ప్రదేశాల్లో ఆకతాయిలు మోటారు సైకిళ్లపై వచ్చి అల్లరి చేస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందుతున్నాయని, అటువంటి వారు వచ్చిన సమయంలో 112 నెంబరుకు ఫోన్ చేయాలన్నారు. బాలికలను వేధించడం, బాల్య వివాహం చేయడం, గృహహింస, వరకట్నం వంటి వేధింపులపై చట్టాలు మహిళలకు రక్షణగా ఉంటాయని చెప్పారు. మహిళలు ఫిర్యాదు చేస్తే వెంటనే వారిపై విచారణ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మహిళ పట్ల మర్యాదగా వ్యవహరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎ.కృష్ణ భగవాన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామసభలతో భూ సమస్యల పరిష్కారం

తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి



చంద్రంపాలెంలో రీ సర్వే అవగాహన సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ కొప్పూరి చంద్రశేఖరరెడ్డి

సామర్లకోట: రైతుల భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అవగాహన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ కొప్పూరి చంద్రశేఖర రెడ్డి అన్నారు. మండల పరిధిలో మంగళవారం చంద్రంపాలెం పంచాయతీలో నిర్వహించిన రీ సర్వే అవగాహన సదస్సు కు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రైతుల దస్తావేజులోను, వారి స్వాధీనంలో ఉన్న భూమి మరొకరికి రికార్డు అయితే రీ సర్వేలో మార్పు చేసి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అవసరమైన సమయంలో నోటీసులు ఇచ్చి రైతులకు న్యాయం చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి రైతు ఈ రీ సర్వే గ్రామ సభలను సద్వినియోగం చేసుకుని అవగాహన పెంచుకొవాలని సూచించారు. గ్రామ సభల్లో సాయంత్రం వరకు 33 అర్జీలు వచ్చాయని. సబ్ డివిజన్ చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని ఆరు, పట్టాదారు పాస్ పుస్తకంలో పేరు మార్పు కోసం ఒకటి, భూమి విస్తీర్ణం తగ్గిందని 16, సర్వే నెంబరు తప్పుగా పండిందని మార్చాలని 9, భూమి అనుభవ స్వభావం మర్చాలని ఒకటి అర్జీలు వచ్చిన్నట్లు వివరించారు. ఈ రీ సర్వేలో డిప్యూటీ తహసీల్దార్ వై.నివాసు, మండల సర్వేయర్ పి.సీతారామాచార్యులు, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలు ప్రారంభం



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

సామర్లకోట: క్రిస్మస్‌కు నెల రోజులు ముందుగా స్థానిక ఆంధ్ర బాప్టిస్టు చర్చిలో క్రిస్మస్ వేడుకలను మంగళవారం రాత్రి ప్రారంభించారు. ఇతరులను సన్మార్గంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ మహిమ నక్షత్రాలుగా జీవించాలని క్రైస్తవ మత బోధకులు డీజే అబ్రహం అన్నారు. చర్చి ఉపే కార్యదర్శి పిట్టా సత్యానారాయణ ఆధ్వర్యంలో కిస్మస్ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి పట్టణపుర వీధుల గుండా క్రైస్తవ ప్రార్ధనలు చేశారు. ఈ వేడుకలల్లో పాస్టర్ బి.కిరణ్ కుమార్, సంఘ కార్యదర్శి టి.సూర్యారావు, చర్చి ప్రతినిధులు పాల్గొన్నారు.

శివయ్య సేవలో భక్తజనం



స్వామి వారికి తొలి అభిషేకం చేస్తున్న పండితులు

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రం బాలాత్రిపుర సుందరి సమేత కుమారా రామభీమేశ్వర స్వామి ఆలయంలో కార్తిక మాస పూజలు కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా మంగళవారం తెల్లవారు జామున ఆలయంలో గోపూజ, స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి తొలి పూజను తిలకించడానికి స్థానిక భక్తులు స్వామి వారి ప్రాంగణంలో వేచి ఉన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు పుష్కరిణిలో స్నానాలు చేసి కాల భైరవ స్వామి, ధ్వజ స్తంభం, రావిచెట్టు, జమ్మిచెట్టు, రావి, ఉసిరి చెట్టు, మారేడు, తులసి మొక్కల వద్ద కార్తిక దీపాలు వెలిగించారు. ధ్వజస్తంభం వద్ద ఉన్న శివలింగానికి భక్తులు స్వయంగా అభిషేకాలు చేసుకున్నారు. భక్తులు మూలవిరాట్, ఉప ఆలయాలు, స్వామి వారిని, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈఓ బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేమూరి సోమేశ్వశర్మ, అశ్లికి రాజ్‌గోపాల్, చెరుకూరి రాంబాబు, శ్రీకాకుళపు సత్యనారాయణ మూర్తి, వినయ్, సన్నిధిరాజు అంజిబాబు, భాస్కర్, కుమార్ పూజలు నిర్వహించారు. ఘనపాఠి శ్రీపాద రాజశేఖరశర్మ పర్యవేక్షణలో లక్షపత్రి పూజలు జరిగాయి. ఆలయానికి వచ్చిన భక్తులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్న ప్రసాదం దేవస్థానం నుంచి ఏర్పాటు చేశారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కంటే బాబు, కమిటీ సభ్యులు, భక్త సంఘం సభ్యులు భక్తులకు సేవలందించారు. సాయంత్రం ఆలయ ధ్వజస్తంభం వద్ద ఈఓ ఆధ్వర్యంలో ఆకాశ దీపానికి పూజలు చేసి ధ్వజస్తంభం శిఖర భాగంలో ఆకాశ దీపం ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామి వారిని అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు.



ప్రత్యేక అలంకరణలో స్వామి వారు

ఆకట్టుకున్న జ్యోతిర్లింగార్చన

క్షేత్రంలో మంగళవారం రాత్రి దీపారాధన సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన జ్యోతిర్లింగార్చన ఆకట్టుకుంది. ఆలయంలో లక్షపత్రి పూజలు చేసు కొనే భక్తుల కోసం దీపారాధన సంఘ సభ్యులు జ్యోతిర్లింగార్చన ఏర్పాటు చేశారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

సామర్లకోట: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి కొత్త లైను ఏర్పాటు వల్ల బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీ ఈపీ డీసీఎల్ ఈఈ ఎవీఎన్‌డీఎస్ ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పనుల వల్ల బ్రౌన్‌పేట, కోటపేట, కుమ్మరవీధి, పాత తహసీల్దార్ కార్యాలయం, పెద్ద బజార్, బలుసులపేట, సంత మార్కెట్, సామాజిక ఆరోగ్యకేంద్రం, పెన్షన్ లైన్, ఇందిరా కాలనీ, నీలమ్మ చెరువు, ఇస్మాయిల్ నగర్, సంగీతరావు పేట, మెహర్ కాంప్లెక్స్, హెడ్ పోస్టాఫీసుల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించాలన్నారు.

సినిమాలు

పెద్దాపురం	
లలితా స్క్రీన్-1	జీబ్రా
లలితా స్క్రీన్-2	అమరన్
వీరభద్ర	మెకానిక్ రాకీ
శోభా	దేవకీనందన వాసుదేవ
సామర్లకోట	
అనుశ్రీ స్క్రీన్-1	దేవకీనందన వాసుదేవ
అనుశ్రీ స్క్రీన్-2	అమరన్
విఘ్నేశ్వర	మెకానిక్ రాకీ
పిఠాపురం	
వెంకటేశ్వర థియేటర్	దేవకీనందన వాసుదేవ
సత్య	జిబ్రాన్
అన్నపూర్ణ	అమరన్
పూర్ణ	మెకానిక్ రాకీ
ఉప్పాడ	
శ్రీనివాస థియేటర్	అమరన్

కొత్తపల్లి మండల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు

కొత్తపల్లి

గ్రామ సచివాలయం	ఫోన్ నెంబర్
ఉప్పాడ- 1	9951422177
ఉప్పాడ-2	6304179606
ఉప్పాడ-3	6976476445
ఉప్పాడ-4	9494464562
కొత్తపల్లి	9949470886
కొమరగిరి-1,2	9492143912
రమణక్కపేట	8185994997
శ్రీరాంపురం	8185994997
కొండెవరం-1	9492834413
కొండెవరం-2	8886384494
మూలపేట	9133666825
నాగులపల్లి-1,2	9493288248
అమీనాబాద్ -1	8555818794
అమీనాబాద్-2	8332006890
యండపల్లి-1	9949563505
యండపల్లి-2	9391545575
గోర్స	9392881512
పొన్నాడ-1	9704397769
పొన్నాడ-2	8106235468
కుతుకుడుమిల్లి	9493982629
వాకతిప్ప	9618788873
అమరవిల్లి	9059551199
కొత్తమూలపేట	9666855856
పాత, కొత్త ఇసుకపల్లి	9154403429

రాజ్యాంగ రక్షణే దేశభక్తి

పెద్దాపురం: రాజ్యాంగ రక్షణే దేశభక్తికి నిదర్శనమని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పెద్దాపురం అర్బన్, రూరల్ ప్రాంతాల్లో రాజ్యాంగ దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

ఆర్డీఓ కార్యాలయంలో..

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెద్దాపురం ఆర్డీఓ శ్రీరమణి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్డీఓ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ అంబేడ్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీటీ భానుకుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జేఎన్ఎంలో..

స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీవైఈఓ ప్రభాకర శర్మ అంబేద్కర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

పిఠాపురం: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పిఠాపురంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పిఠాపురం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వంగా గీత ఆధ్వర్యంలో పిఠాపురం వైఎస్సార్ సీపీ ఆఫీసులో భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పిఠాపురం పట్టణం రథాలపేట అంబేద్కర్ సెంటర్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు గండేపల్లి బాబి పిఠాపురం వైస్ చైర్మన్లు పట్టణ కౌన్సిలర్లు మండల, పట్టణ పార్టీ ప్రెసిడెంట్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల పిఠాపురంలో భారత జాతీయ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుభాషిణి మాట్లాడుతూ 'అనేక మతాలు భాషలు, జాతులతో భిన్నత్వంలో ఏకత్వంతో విలసిల్లే భారతదేశానికి ఒకే ఆచరణ యోగ్యమైన ప్రణాళికగా రాజ్యాంగాన్ని మనకు మనం సమర్పించుకున్న విశేషాలను వివరించారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో పాల్గొన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, ఇతర సభ్యుల కృషిని వివరించారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు రాజ్యాంగాన్ని అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అధ్యాపకులు వీరబాబు, ఆనంద్, కృష్ణ ప్రసాద్, అలీ బాబా, మాధవి, అనంతలక్ష్మి, ఆంజనేయులు, రాజ్యలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

కొత్తపల్లి: మండలంలో భారత రాజ్యాంగ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. వాకతిప్పలో ఉన్నడాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దాకే రాజ్‌కుమార్, బత్తుల రాజ్‌కుమార్, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈఓపీఆర్డీ కర్రి హరికృష్ణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో..

సామర్లకోట: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో..

స్థానిక రైల్వే స్టేషన్‌లో స్టేషన్ మేనేజరు ఎం.రమేష్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చీఫ్ హెల్త్ ఇన్‌స్పెక్టరు కల్యాణి, స్టేషన్ మాస్టర్లు, టిక్కెట్ ఇన్‌స్పెక్టర్లు, రైల్వే ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగంపై ప్రతిజ్ఞ చేయించారు.

జెడ్పీ హైస్కూల్‌లో..

సామర్లకోట: స్థానిక బ్రౌన్‌పేటలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో హెచ్ఎం యు.మీనా మాధురి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించి, అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి ప్రతి పౌరుడు దేశభక్తి కలిగి, రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న అధికారులు



పిఠాపురంలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ పిఠాపురం ఇన్‌చార్జి వంగా గీత తదితరులు



నర్సింగపురంలో అంబేడ్కర్‌కి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



కొత్తపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న సిబ్బంది



సామర్లకోట రైల్వేస్టేషన్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్ఎం రమేష్ తదితరులు



సామర్లకోట జెడ్పీ పాఠశాలలో అంబేడ్కర్‌కు నివాళులు అర్పిస్తున్న హెచ్ఎం తదితరులు



సామర్లకోట మండల పరిషత్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది